క్లుప్తంగా

ముమ్మరంగా ఈవీఎంలలో బ్యాలెట్ పత్రాల అమరిక



ఈవీఎంల పనితీరు, బ్యాలెట్ అమరికను పరిశీలిస్తున్న ఆర్వో ఖాజావలి

ఉంగుటూరు: ఉంగుటూరు నియోజకవర్గంలో ఈవీఎంలను సిద్ధంచేసే కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ముమ్మరంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ఆర్వో ఖాజావలి పర్యవేక్షించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈవీఎంలలో బ్యాలెట్ పత్రాలు పొందుపరిచే కార్యక్రమం నిర్వహించారు. సుమారు 60 ఈవీఎంలను సిద్ధంచేశారు. ఆర్వో ఖాజావలి ఆదివారం ఉదయం 6 గంటలకే నారాయణపరం కేంద్రానికి చేరుకుని పర్యవేక్షించారు. బ్యాలెట్ పత్రం అమరిక తరువాత ఈవీఎంల పనితీరు పరిశీలించారు. కంట్రోలు యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్ల అనుసంధానం తదితర అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సుమారు 170 మంది ఉద్యోగుల పని చేశారు. ఏపీవోలు వరహాలయ్య, వెంకట శివయ్య ఆర్వోకి సహకరించారు.

పెదపాడు పోలీసు స్టేషన్‌ను సందర్శించిన ఏఎస్పీ



పెదపాడు పోలీసు స్టేషన్‌ను సందర్శించిన అదనపు ఎస్పీ సూర్యచంద్రరావు

పెదపాడు: స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ఎస్ సూర్యచంద్రరావు పెదపాడు పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పెదపాడు మండల పరిధిలో ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికల నేపథ్యంలో నాటుసారా, గంజాయి, మద్యం అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెదపాడు ఎస్సై శుభశేఖర్ తెలిపారు.

పోలింగు సిబ్బందికి శిక్షణ



ఈవీఎంలపై శిక్షణనిస్తున్న మాస్టర్ ట్రైనర్ హరికృష్ణ

ఉంగుటూరు: పోలింగ్‌లో ఉత్పన్నమయ్యే సమస్యల– పరిష్కారాలపై ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి మాస్టర్ ట్రైనర్లు అవగాహన కల్పించారు. ప్రాక్టికల్‌గా వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్, కంట్రోలు యూనిట్ ఎలా పనిచేస్తాయో వివరించారు. పీవోలు, ఏపీవోలు శిక్షణలో పాల్గొన్నారు. పోలవరం, కైకలూరు, ఏలూరు, నూజివీడు, తాడేపల్లిగూడెం నియోజకవర్గాలకు చెందిన సుమారు 220 మంది సిబ్బంది శిక్షణ పొందారు. మాస్టర్ ట్రైనర్లు హరికృష్ణ, శీతాల సత్యనారాయణ, సిరిమామిళ్ల పెద్దిరాజు శిక్షణలో పాల్గొన్నారు. ఆర్వో ఖాజావలి పర్యవేక్షించారు.

రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం తథ్యం



వద్దిగూడెంలో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు, కార్యకర్తలు, మహిళలు

భీమడోలు: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం తథ్యమని ఆపార్టీ నాయకులు అన్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పుప్పాల వాసుబాబు భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని గుండుగొలను ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు అన్నారు. గుండుగొలను పంచాయతీ పరిధిలోని భోగాపురం, వద్దిగూడెంలో ఆదివారం రాత్రి ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబు, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌ను గెలిపించాలని కోరుతూ విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముదుండి సూర్యనారాయణరాజు ఆధ్వర్యం వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నార.

వైఎస్సార్ సీపీ కార్యకర్తకు పరామర్శ

పెదపాడు: పెదపాడు శివారు పాతపెదపాడుకు చెందిన వైఎసోసార్ సీపీ కార్యకర్త దోమతోటి ధామస్ తల్లి దీనకుమారి ఇటీవల పింఛను సొమ్ము తీసుకునేందుకు బ్యాంకుకు వెళ్లి తీవ్ర అస్వస్థకు గురై మరణించింది. విషయం తెలుసుకున్న బీసీ సెల్ అధ్యక్షుడు, ఏలూరు నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు తదితరులు ఆదివారం ధామస్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపి సానుభూతి వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, వార్డు మెంబరు సురేష్ పాల్గొన్నారు.

పశు సంరక్షణే లక్ష్యంగా అగ్రి ల్యాబ్స్

- గోపన్నపాలెం డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్
- రైతులకు, పశు పెంపకందారులకు మేలు



గోపన్నపాలెంలోని అగ్రి టెస్టింగ్ ల్యాబ్

దెందులూరు: పాడి రైతులకు, పశు పెంపకందారులకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లు విశేషంగా ఉపయోగపడుతున్నాయి. రైతులకు ఆదాయ వనరుగా ఉపయోగపడే పాడి పశువుల సంరక్షణకు అగ్రి టెస్టింగ్ ల్యాబ్ సేవలు నిర్వహిస్తూ ప్రభుత్వం అందరి మన్ననలు పొందింది. రైతులకు అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ పరీక్షలు సైతం నిర్వహిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత దెందులూరు నియోజకవర్గంలో గోపన్నపాలెంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి కృషితో అగ్రి టెస్టింగ్ ల్యాబ్ మంజూరైంది.

అగ్రిల్యాబ్‌లో సేవలు ఇలా

అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ద్వారా విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నాణ్యత, పరీక్షలు నిర్వహించడంతో పాటు పశువులకు సంబంధించిన రక్త పరీక్షలు, యూరిన్, పేడ, సీరం, స్కిన్, టెస్ట్‌లతో పాటు పాల సాంద్రతతో సహా అనేక రకాల పరీక్షలు నిర్వహిస్తారు. నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందుల బెడద లేకుండా సుమారు గతేడాది నుంచి రైతులు తమ పంటలను నాణ్యమైన రీతిలో ఉత్పత్తి చేసుకోగలుగుతున్నారు. నియోజకవర్గంలో పెదపాడు, పెదవేగి, దెందులూరు, ఏలూరు రూరల్ మండలాల్లో పశువుల పెంపకందారులకు, రైతులకు అగ్రి టెస్టింగ్ ల్యాబ్ వల్ల కలిగే ఉపయోగాలతో తాము ఆర్థికంగా నిలదొక్కుకోగలిగామని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి 3 నుంచి 6 నెలలకోసారి భూసార పరీక్షలతో పాటు పశు పరీక్షలు నిర్వహించుకునే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ అధికారులు వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పశు సంరక్షణ కోసం ప్రవేశపెట్టిన 1962 కాల్ సెంటర్ ద్వారా సకాలంలో పశువులకు అంబులెన్స్ పంపించడంతో పాటు వాటికి సకాలంలో ఆరోగ్య సేవలందించే గోవర్ధినిగా మారిందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పశు, వ్యవసాయశాఖ సిబ్బందిని ల్యాబ్‌లో కలిసి నమూనాలు తీసుకువస్తే పరీక్షలు నిర్వహించి రిపోర్టులు అందచేస్తూ పంటల భూమి, పశువులకు సంబంధించి రక్షిత సౌకర్యాల సలహాలు సూచనలు ఇస్తున్నారు. అవసరమైతే వాటిని జిల్లా కేంద్రమైన ఏలూరులో టెస్టింగ్ ల్యాబ్‌కు పంపించడంతో పాటు రిపోర్టులను అందజేస్తున్నట్లు టెస్టింగ్ ల్యాబ్ సిబ్బంది చెబుతున్నారు.



అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లో పరీక్షలు చేస్తున్న దృశ్యం

దార్శనికత గల నాయకుడు వైఎస్ జగన్



వరివంగడాల్లో గతంలో కల్తీ విత్తనాలు, మొక్కజొన్నలో నకిలీ విత్తనాలు రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయేవారు. సంవత్సర కాలం నుంచి విత్తనాలు, పురుగుమందుల్లో నకిలీల బెడదలేదు. దార్శనికతగల నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు రుణపడిఉంటాం.

– కొండేటి గంగాధరబాబు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్

అగ్రి ల్యాబ్‌ల ఏర్పాటు స్ఫూర్తిదాయకం



పశువులకు భద్రత, వాటి ఆరోగ్య పరిరక్షణ, వ్యవసాయం సంరక్షణ, అభివృద్ధి లక్ష్యాలుగా ముఖ్యమంత్రి జగన్ ఉన్నతంగా ఆలోచించి అగ్రి ల్యాబ్‌లు నియోకజవర్గానికి ఒకటి ఏర్పాటు చేయడం స్ఫూర్తిదాయకం. సీఎం వైఎస్ జగన్ గొప్ప రైతు బాంధవుడిగా చరిత్రలో నిలిచి ఉంటారు.

– కోటే నాగమల్లేశ్వరి కుమార్, సర్పంచ్, గోపన్నపాలెం

అగ్రి ల్యాబ్‌లో నిర్వహించిన పరీక్షలు

రక్త పరీక్షలు	311
రక్తగణన పరీక్షలు	462
పాల పరీక్షలు	38
నాసికా స్రావ పరీక్షలు	29
చర్మ పరీక్షలు	36
గర్భకోశ పరీక్షలు	39
పేడ పరీక్షలు	1,501

ప్రజల హృదయాల్లో వైఎస్ జగన్‌కు సుస్థిర స్థానం

- మోసపూరిత హామీలతో చంద్రబాబు మేనిఫెస్టో
- ఈ ఎన్నికల్లో టీడీపీ, జనసేనకు ఓటమి ఖాయం
- ఎమ్మెల్యే అభ్యర్థి వాసుబాబు, ఎంపీ శ్రీధర్



భీమడోలు: పాతూరులో యువతతో పుప్పాల వాసుబాబు



భీమడోలు: ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వాసుబాబు, ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్

భీమడోలు: మోసపూరిత హామీలు, అబద్దాలతో గద్దెనెక్కేందుకు కుతంత్రాలు చేస్తున్న చంద్రబాబు, జనసేనకు ఈ ఎన్నికల్లో ఓటమి ఖాయమని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, ఉంగుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబులు అన్నారు. మండలంలోని పాతూరు, భీమడోలు, పోలసానిపల్లి, సూర్యారావుపేట, నరెళ్లగూడెం, వడ్లపట్ల, పాత అంబర్‌పేట, కొత్త అంబర్‌పేట, కురెళ్లగూడెంలో ఆదివారం ఏలూరు ఎంపీ శ్రీధర్‌తో కలిసి వాసుబాబు గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామాల్లో మహిళలు వారికి హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారథంపై నుంచి వాసుబాబు, కోటగిరి శ్రీధర్ ప్రజలకు అభివాదం చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు బటన్లు నొక్కి వాసుబాబు, కారుమూరి సునీల్‌ను గెలిపించాలని ఎంపీ కోరారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ ఆర్థిక కష్టాలు ఎదురైనా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి ప్రతి ఒక్కరూ హృదయాల్లో సుస్థిర స్థానాన్ని పొందారన్నారు. వైఎస్సార్ సీపీని గెలిపించి మరోసారి ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని ఇవ్వాలని ఆయన కోరారు. ఎంపీ శ్రీధర్ మాట్లాడుతూ చంద్రబాబు హామీలను నమ్మి మోసం పోవద్దన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట రంగ, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ, రాష్ట్ర జాయింట్ కార్యదిర్శ వగ్వాల అచ్యుతరామారావు, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, ఆర్‌బీకేల చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, సీహెచ్‌సీ చైర్మన్ చింతా రాము, సర్పంచులు వెజ్జు బాలాజీ, పాము సునీత, షేక్ రహీమాబేగం, ఏపూరి భానుదీపిక, గుడివాడ నాగగౌతమి, దాయం సుజాత, ఎంపీటీసీలు ముళ్లగిరి జాన్సన్, ఇంజేటి జూనియర్, అంబటి దేవి, దాసరి విజయభాను, ఆల్తి గోపి, సయ్యద్ ఆజామ్, మండల యూత్ అధ్యక్షుడు మద్దుల రాజా, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, జిల్లా కార్యనిర్వాహకు సభ్యుడు తుమ్మగుంట రంగ, జిల్లా ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శి అంబటి నాగేంద్ర ప్రసాద్, నియోజకవర్గ మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ హసేనా, నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ ఆల్తి శ్రీనివాస్, గ్రామ పార్టీల అధ్యక్షుడు మద్దాల అప్పారావు, రామిసెట్టి శ్రీను, వెజ్జు అన్నవరం, చెరుకూరి మధు, కర్రి శ్రీను, కుచ్చెర్ల బాబూరావు, పిచ్చేటి నాగు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



గణపవరం: వాసుబాబుకు మద్దతుగా ప్రచారం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ

బీసీలపై చంద్రబాబుది కపట ప్రేమ

గణపవరం: స్వాతంత్ర్యానంతరం బీసీలకు నిజమైన న్యాయం, రాజ్యాధికారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వంలో మాత్రమే దక్కిందని జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ అన్నారు. రాష్ట్రంలో బీసీలకు న్యాయం జరగాలంటే మళ్లీ వైఎస్ జగనే అధికారం చేపట్టాలని ఆమె అన్నారు. ఆదివారం గణపవరం వెలంపేటలో ఉంగుటూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి పుప్పాల వాసుబాబును గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే సోదరుడు చిన బాబు, స్థానిక పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీసీలపై చంద్రబాబుది కపట ప్రేమ అని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మూర అలంకారం, గణపవరం ఎంపీపీ అర్ధవరం రాము, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ దండు రాము, పార్టీ పట్టణ కన్వీనర్ రొంగల శ్రీను, ఎంపీటీసీ సభ్యుడు సలాది రత్నకుమారి, దండు రవి, బత్తి సీతామహాలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు కొనిశెట్టి రమేష్, పార్టీ నాయకులు కాకర్ల శ్రీను, నడింపల్లి సోమరాజు, మాదేటి సురేష్, కూసంపూడి రామకృష్ణ, రుద్రరాజు సుబ్బరాజు, సరిపల్లె చిన్నా, అవంతి సత్తిబాబు, తెనాలి సునీల్, మహ్మద్‌జానీ, బత్తి అరుణ్, మహ్మద్‌జానీ, మూర భాస్కరరావు, తాడి శ్రీను, ఉండి అంతర్వేది, స్థానిక యువకులు పాల్గొన్నారు.



ఉంగుటూరు: వైఎస్సార్‌సీపీ ప్రచారం

అభివృద్ధికి పట్టం కట్టండి



ఉంగుటూరు: తల్లాపురంలో వైఎస్సార్‌సీపీ నాయకుల ప్రచారం

ఉంగుటూరు: ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. ఆదివారం ఉంగుటూరు, నారాయణపురం తల్లాపురంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకుల మాటలు నమ్మవద్దని హితవు పలికారు. ఉంగుటూరులో పార్టీ నాయకులు ఎంపీటీసీ సభ్యులు పెనుగొండ బాలకృష్ణ, సందక రాంబాబు, నాయకులు సయ్యద్ బాజి, మందా జయలక్ష్మి, ముప్పన సత్యనారాయణ, పిల్లా రామకృష్ణ, కొల్లి నాగు, రంగు వెంకటేశ్వరరావు, జాన్ కెనడీ పాల్గొన్నారు. తల్లాపురం వైఎస్సార్‌సీపీ నాయకుడు మాజీ సర్పంచి పైడి ముక్కల రామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నారాయణపురంలో మండల పార్టీ అధ్యక్షుడు మరడ మంగరావు, ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో నాయకులు మరడ రమావతి, మరడ సాంబశివరావు, అడపా శ్రీను, పైడి అరుణకుమార్, బండారు నాగరాజు, అరవెల్లి మహాలక్ష్మి దానయ్య, ఉండ్రాజవరపు గీతారాణి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పాలనకు ఓటు వేయాలి

- ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరి
- దెందులూరు మండలంలో ప్రచారం



దెందులూరులో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి



దెందులూరులో భారీ గజమాలతో కొఠారుకు స్వాగతం పలుకుతున్న వైఎస్సార్‌సీపీ నేత మురళి, నాయకులు

దెందులూరు: గత టీడీపీ ప్రభుత్వ పాలనకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనకు బేరీజు వేసుకుని ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. ఆదివారం దెందులూరు మండలంలో ధర్మారావుపేట, మేధినరావుపాలెం ప్రచారం నిర్వహించారు. విద్యావంతుడు ఒక పక్క, కోడిపందేలు, పేకాట, గొడవలతో కాలం వెళ్లదీసే వ్యక్తి మరొక పక్క పోటీలో ఉన్నారని నియోజకవర్గ అభివృద్ధి,సంక్షేమం, ప్రజారక్షణ, శాంతిభద్రతలను దృష్టిలో పెట్టుకుని ఓటు వేయాలని కొఠారు కోరారు. రానున్న కాలంలో ప్రతి గ్రామంలో ఇళ్ల స్థలాలు, నవరత్న పథకాల అమలుతో పాటు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం గడపగడపకు అందించే బాధ్యత తీసుకుంటానని ఆయన అన్నారు. రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఒకటి తనకు, రెండవది ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్‌కు వేసి విజయం చేకూర్చాలని అభ్యర్థించారు. దెందులూరు, అప్పారావుపాలెం, ధర్మారావుపేట, మేధినరావుపాలెం, శ్రీరామవరంలో అబ్బయ్యచౌదరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఆయనకు ప్రజలు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. దెందులూరులో పార్టీ నాయకులు మురళి భారీ గజమాలను తీసుకువచ్చి క్రెయిన్‌పై ఆయన వేలాడుతూ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి వేశారు. యువత ద్విచక్రవాహనాలతో పార్టీ జెండాలు పట్టుకుని వీధుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు, శ్రీరామవరం సర్పంచ్ కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, కనకదుర్గమ్మ ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, మేధినరావుపాలెం సర్పంచ్ ఎం. దుర్గాకుమారి రాజు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మేడికొండ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ అంగడాల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ అంగడాల సీతారావమ్మ, జోగన్నపాలెం కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ పాకలపాటి శ్రీనివాసరావు, చింతలపూడి నియోజకవర్గ పరిశీలకులు ఎల్.సూర్యనారాయణరాజు, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు దెందులూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు పోకల రాంబాబు, కనకదుర్గమ్మ ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, రామారావుగూడెం సర్పంచ్ పర్వతనేని శ్రావణి సుధీర్, నాయకులు మేడికొండ రాజా, పేరం ప్రసాద్, పుల్లా శివ ప్రసాద్, రామకృష్ణ, ఎంపీటీసీ కాలి ఇశ్రాయేలు, రామారావుగూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు పర్వతనేని వెంకట్రాజు, పర్వతనేని నరేంద్ర, బాజీ, జొన్నకూటి మంగారావు, వార్డు మెంబర్లు ఉన్నారు. శ్రీరామవరం ఉపసర్పంచ్ కనుమూరి సావిత్రి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అక్కినేని శ్రీనివాసరావు, నాయకులు కామిరెడ్డి బాలు, మామిడి రాంబాబు, నాయకులు కొంగర రత్నకుమార్ అబ్బాస్, బళ్ళ విజయ్‌కుమార్, గుంపుల ఇశ్రాయేలు, ఎఎంసీ డైరెక్టర్ పీ.శ్యామల, జిల్లా కార్యదర్శులు గొల్ల కిరణ్, చల్లా మేరిరాజు, కట్టా ఏసుబాబు, ఎంపీటీసీలు తాళ్ళూరి నాగరాజు, తోట విజయలక్ష్మి, ఆనంద్, కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు గొరిపర్తి శ్రీనివాసరావు, తొత్తడి కృష్ణ, పిళ్ళెం శ్యాంతంబి, చనిమోలు అశోక్‌గౌడ్, క్రీస్తు రాజు, సునీల్, కృష్ణవేణి, రంగారావు, వార్డు మెంబర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రచారం

రామారావుగూడెం, ముప్పవరం, కొవ్వలి, మలకచర్ల, గోపన్నపాలెం, పోతునూరు, సీతంపేట, పెరుగ్గూడెం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఆదివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

పెదపాడులో ఇంటింటి ప్రచారం



పెదపాడు: కేఆర్ పాలెంలో ప్రజలకు వీవీప్యాడ్ నమూనా చూపుతున్న అక్కినేని రాజశేఖర్, నాయకులు

పెదపాడు: దెందులూరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరిని గెలిపించాలని పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ తెలిపారు. పెదపాడు గ్రామ శివారు కేఆర్ పాలెంలో ప్రచారంలో భాగంగా వీవీప్యాడ్ నమూనాతో ఓటర్లకు అవగాహన కల్పించి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరిని, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రెడ్డి స్వర్ణకుమారి, ఉపసర్పంచ్ చేపేని కృష్ణ, నాయకులు సురేష్ గోకా శంకరరావు పాల్గొన్నారు.

పుప్పాల వాసుబాబు విజయం తథ్యం

ఉంగుటూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉంగుటూరు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు భారీ మెజారిటీతో విజయం సాధించడం తథ్యమని ఎంపీటీసీ ఛాంబర్ మండల అధ్యక్షుడు బండారు నాగరాజు తెలిపారు. వాసుబాబుకు నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ప్రజాదరణ బ్రహ్మాండంగా ఉందని చెప్పారు.

పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ విజయవంతం



జేసీ బి.లావణ్యవేణి

దెందులూరు: ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించిన పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ద్వారా సంబంధిత ఉద్యోగులు స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జేసీ, దెందులూరు నియోజకవర్గ ఆర్వో బి.లావణ్యవేణి అన్నారు. ఆదివారం దెందులూరు నియోజకవర్గానికి సంబంధించి సీఆర్ఆర్ మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటరులో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగిందన్నారు. శని, ఆదివారాలు ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన మూడు కౌంటర్లకు 803 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన 8 కౌంటర్లల్లో 522 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో దెందులూరు నియోజకవర్గంలో 2,331 మంది ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది, అత్యవసర సేవలకు సంబంధించిన వారికి పోస్టల్ బ్యాలెట్‌ను కల్పించామన్నారు. దెందులూరు నియోజకవర్గానికి సంబంధించి వెయ్యి మంది, ఏలూరు నియోజకవర్గానికి సంబంధించి 614 మంది ఉన్నారన్నారు. దెందులూరు నియోజకవర్గానికి 4 కౌంటర్లు, ఏలూరు నియోజకవర్గానికి 2 కౌంటర్లు, ఇతర నియోజకవర్గాలకు ఒక కౌంటర్, ఇతర జిల్లాలకు సంబంధించి ఒక కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు. మే 13న ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రీసైడింగ్ అధికారులు, సహాయ ప్రీసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈవీఎంల కమిషనింగ్ పూర్తవుతోందన్నారు.

ఎంపీని కలిసిన కొవ్వలి ప్రజాప్రతినిధులు



ఎంపీ గొల్ల బాబూరావును మర్యాదపూర్వకంగా కలిసిన కొవ్వలి వాసులు

దెందులూరు: రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావును ఆదివారం కొవ్వలి ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. కొవ్వలి గ్రామానికి చెందిన గొల్ల బాబూరావు రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన సంగతి విదితమే. బాబూరావు ఏలూరు రావడంతో దెందులూరు వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి గొల్ల కిరణ్, మండల వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, కాటి అర్జునరావు, కాటి మురళీ, కాటి బాబు మర్యాదపూర్వకంగా కలిశారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

దెందులూరు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రతి శాంతికి భంగం కలిగిస్తే రౌడీషీటర్లపై చట్టప్రకారం చర్య లు తీసుకుంటామని పెదవేగి సీఐ కే శ్రీనివాస కుమార్ అన్నారు. ఆదివారం ఎస్పీ డీ.మేరిప్రశాంతి, నూజివీడు డీఎస్పీ లక్ష్మయ్య ఆదేశాల మేరకు సీఐ శ్రీనివాసకుమార్, ఎస్సై కే స్వామి, ఏఎస్సైలు రౌడీషీటర్లకు ఎన్నికల కమిషన్ నిబంధనలు, చట్టాలు, శిక్షణపై అవగాహన కల్పించారు. పోలీసు ప్రత్యేక నిఘా ఉందని, వివాదాస్పద ఘటనల్లో ప్రత్యక్ష, పరోక్ష సంబంధం ఉన్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నేపథ్యంలో సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ఉద్యోగులు

ఉంగుటూరు : నారాయణపురంలో ఫెసిలిటేట్ సెంటరులో నిర్వహించిన పోస్టల్ ఓటింగ్‌లో 667 మంది తమ ఓటు హక్కును ఉద్యోగులు ఆదివారం వినియోగించుకున్నారు. శనివారం 735 మంది ఓటు వేశారు. మెత్తం ఇప్పటికి 1,402 మంది ఓటు వేశారు. వీరందరు ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది. ఇలా ఓటు వేయడానికి ఈనెల 8 వతేదీ వరకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించినట్లు ఆర్వో ఖాజావలి తెలిపారు. నారాయణపురంలో రెవెన్యూ అధికార్లు పెసిలిటేట్ సెంటర్లో పని చేశారు. సీఐ సుబాష్, పర్యవేక్షణలో ముగ్గురు ఎస్సైలు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.